చింతకాని సొసైటీలో రుణాల పంపిణీ

రైతులకు రుణాలు అందజేస్తున్న సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి

చింతకాని, ఆగస్టు 13: మండలంలోని చింతకాని సొసైటీ పరిధిలోని ఆయా గ్రామాల రైతులకు సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి మంగళవారం నాగులవంచలోని డీసీసీబీ కార్యాలయంలో రుణాలు అందజేసి మాట్లాడారు. రైతు ప్రయోజనాల కోసం చింతకాని సొసైటీ కృషిచేస్తున్నదని, ఇప్పటికే సొసైటీ ద్వారా వర్షాకాలానికి సరిపడా ఎరువులు, విత్తనాలను రైతులకు సరఫరా చేశామన్నారు. కార్యక్రమంలో సీఈవో శ్రీనివాసరావు, బ్యాంక్ మేనేజర్, సొసైటీ పాలక మండలి సభ్యులు, సొసైటీ సిబ్బంది, పాల్గొన్నారు.

పెద్దగోపవరం సొసైటీలో ..

ఎర్రుపాలెం, ఆగస్టు 13: మండలంలోని పెద్దగోపవరం సొసైటీలో రుణమాఫీ అయిన 498 మంది రైతులకు మంగళవారం సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, బ్యాంకు మేనేజర్ దివ్య కొత్తరుణాలు అందజేశారు. కార్యక్రమంలో సీఈవో వీరరెడ్డి, బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మత్స్య ఉత్పత్తులపై మహిళలకు శిక్షణ

పాలేరులో మత్స్య ఉత్పత్తుల తయారీపై మహిళలకు శిక్షణ ఇస్తున్న నిర్వాహకులు

కూసుమంచి, ఆగస్టు 13 : మహిళలకు చేపల వంటకాలపై అవగాహనతోపాటు తయారీ, మార్కెటింగ్‌పై పాలేరు మత్స్య పరిశోధనా కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ మంగళవారం ప్రారంభమైంది. హైదరాబాద్, వికారాబాద్, అనంతపురం ఫిష్ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైషన్స్ ద్వారా 45 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఇందులో ఫిష్ ఫింగర్స్, ఫిష్ బాల్స్, ఫిష్ బర్గర్స్, ఫిష్ కట్లెట్, ఫిష్ స్పైరల్స్ వంటి వాటితోపాటు అనే ఉత్పత్తులను తయారు చేయించారు. మత్స్య శాస్త్రవేత్త రవీందర్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ చాముండేశ్వరి తదితరులు మత్స్య ఉత్పత్తులపై అవగాహన కల్పించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

తిరుమలాయపాలెం, ఆగస్టు 13: స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం ఇస్తున్న రుణాలను సద్వినియోగపర్చుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపీడీవో శిలార్ కోరారు. మండలంలోని పిండిప్రోలులో మంగళవారం ఫ్యాన్సీ, బ్యూటీ పార్లర్ మహిళ శక్తి యూనిట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం అలివేలు మంగమ్మ, సీసీలు బండ్ల నాగేశ్వరావు, కొండబాల సావిత్రి, లబ్దిదారురాలు పిడితల శిరీషా పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి షాపులు ప్రారంభం

ఎర్రుపాలెం, ఆగస్టు 13: మండలంలోని మొలుగుమాడు, శఖునవీడు గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి ద్వారా శాంతిగ్రూప్‌లో ఆర్ నాగలక్ష్మీ ఏర్పాటు చేసుకున్న కూల్ డ్రింక్స్ షాపును, ఉషోదయ గ్రూప్‌లో పీ శ్రీదేవి బేకరీషాపును మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గంట తిరుపతమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీసీ టీ రమాదేవి, వీవోఏలు వెంకటేశ్వరమ్మ, సునీత, పద్మావతి, సైదమ్మ, సంఘ సభ్యులు, మాజీ ఎంపీటీసీ సూరానేని రామకోటయ్య, కాంగ్రెస్ నాయకులు పుసుపులేటి వెంకటనారాయణ పాల్గొన్నారు.

పోడుసాగుదారులకు పట్టాలివ్వాలి

కొణిజర్ల, ఆగస్టు 13 : మండలంలోని గుబ్బగుర్తి శివారు గ్రామం ఎల్లన్ననగర్‌లో బీసీ వడ్డెర, ఎస్టీ లంబాడలకు చెందిన సుమారు 200 కుటుంబాల ప్రజలు పోడు భూములను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, వారందరికీ పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు కోరారు. ఎల్లన్ననగర్ గ్రామకమిటీ కార్యదర్శి ఎత్తర రమేశ్ ఆధ్వర్యంలో మంగళవారం వారు పత్తిపంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైరా డివిజన్ నాయకులు, వైస్‌సర్పంచ్ గోగుల సోములు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాపోలు కృష్ణ, గండికోట లక్ష్మణ్, గండికోట బాబు, గోగుల వెంకన్న, ఎత్తర వెంకటేశ్, రాము, వెంకటమ్మ, పద్మ పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

రోడ్డు ప్రమాదంలో ఒకరు.. చెరువులో మునిగి మరొకరు..

తిరుమలాయపాలెం, ఆగస్టు 13: మండలంలో మంగళవారం జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పిండిప్రోలుకు చెందిన సూరబోయిన రఘుపతి మండలంలోని మేకలతండా వద్ద నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య అమల, కుమార్తె మాధురి ఉన్నారు. అదేవిధంగా మండలంలోని తిమ్మక్కపేటలో వెంగళం నర్సయ్య(50) ఈ నెల 11వ తేదీన చేపట వేట కోసం వెళ్లి తిరిగి రాలేదు. తిమ్మక్కపేట తీగలచెరువులో మంగళవారం శవమై తేలాడు. మృతుడుకి భార్య కోటేశ్వరి, కుమారుడు యశ్వంత్ ఉన్నారు. మృతుడు నర్సయ్య బైక్ మెకానిక్‌గా పనిచేస్తాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కాటంనేని స్వరూప**, W/o : **శ్రీనివాసరావు, వయస్సు** : 49 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 1-154/4, చంద్రుపట్ల రోడ్డు, కల్లూరు గ్రామం, కల్లూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా, కల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని, ఖమ్మం జిల్లా, కల్లూరు రెవిన్యూ మండల పరిధిలోని, కల్లూరు గ్రామ పంచాయితీ ఏరియాలోని, కల్లూరు రెవిన్యూ రికార్డు దాఖలా సర్వే నెం. 419/ఎ/4/రు/1 మిండుమలే చంద్రుపట్ల పోవు రోడ్డు నందు 18-154/4 నెంబరు గల ఇంటికి సంబంధించిన ఖాళీ నివేశన స్థలము విస్తీర్ణం. 242-00 చ॥గ॥ల స్థలము లేదా 202.34 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 1288/2024** ఖాళీ నివేశన స్థలమునకు సరిహద్దులు : **తూర్పు**: నా స్వంత స్థలము, **పడమర** : నా స్వంత స్థలము, **ఉత్తరం** : చెరువు అలుగు రోడ్డు, **దక్షిణం** : 18 అడుగుల వెడల్పు గల రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మున్సిపల్ జవాన్‌కు జరిమానా

మామిళ్లగూడెం, ఆగస్టు 13: నగర పాలక సంస్థ పరిధిలో 53వ డివిజన్ మున్సిపల్ జవాన్‌గా విధులు నిర్వహిస్తున్న పృథ్వీకి ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు జరిమాన విధించారు. మంగళవారం ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా ఇథటీవల నగరంలో ఓ మైనర్ బాలుడితో ద్విచక్రవాహనాన్ని నడిపిస్తూ నగర విధుల్లో హల్‌చల్ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడంతో జరిమాన విధించి కౌన్సిలింగ్ నిర్వహించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునారావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

స్వాతంత్ర్య దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్

మామిళ్లగూడెం, ఆగస్టు 13: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు భద్రత, బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర అంశాలపై చర్చించారు. జెండా ఆవిష్కరణ, ముఖ్య అతిథి ప్రసంగం, సమరయోధులకు సన్మానం, అనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, ఉద్యోగులకు అందించే ప్రశంసాపత్రాల ప్రధానం వంటి కార్యక్రమాలను అధికారులు పర్యవేక్షించాలన్నారు. అడిషనల్ డీసీపీ ఏ.సురేష్‌కుమార్, డీఈవో సోమశేఖర్‌శర్మ, డీఎస్‌వో చందన్‌కుమార్, ఏసీపీలు సుశీల్‌సింగ్, రమణమూర్తి పాల్గొన్నారు.

15న సినీ సంగీత విభావరి

ఖమ్మం, ఆగస్టు 13: ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వర మాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నామని స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు మంగళవారం పేర్కొన్నారు. కళాభిమానులు, సంగీత విద్వాంసులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఖమ్మం అధ్యక్షుడు ఆదిరాజు పురుషోత్తమరావు, గౌరవ సలహాదారులు జల్లా లక్ష్మీనారాయణ అడ్వకేట్, ఆకుల గణపతిరాజు, గద్దల కుటుంబరావు పాల్గొన్నారు.

సీఎం రైతు సదస్సుకు భారీగా తరలిరావాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, ఆగస్టు 13: ఈ నెల 15వ తేదీన వైరాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. సంక్షేమ పథకాలను మాత్రం నిరంతరాయంగా కొనసాగిస్తుందన్నారు. రైతులకు రుణ భారం కాకూడదని, ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఇచ్చే అధిక ప్రాధాన్యతే రుణమాఫీ కార్యక్రమమని అన్నారు. రైతులు రుణమాఫీ కాలేదని అధైర్యపడవద్దు అని, మూడో విడతలో రుణమాఫీ చేస్తామని తెలిపారు. రుణమాఫీ పథకంలో అర్హత కలిగిన ప్రతి రైతు లబ్ది పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నాయకులు జావీద్, బాలగంగాధర్ తిలక్, నల్లమల వెంకటేశ్వరరావు, పుచ్చకాయల వీరభద్రం, దోబ్బల సౌజన్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రైతు సభను విజయవంతం చేయాలి

వైరాటౌన్, ఆగస్టు 13 : వైరాలో గురువారం నిర్వహించే రైతు సభలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు పాల్గొంటున్నారని, ఈ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. వైరా రింగు రోడ్డు వద్ద వినూత్న రీతిలో డప్పు కళాబృందాలతో ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ వైరా మండల, పట్టణ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి

మామిళ్లగూడెం, ఆగస్టు 13: ఖమ్మం రూరల్ మండల పరిధిలోని చిన్న వెంకటగిరి గ్రామ పంచాయతీలోని ప్రధాన రహదారి వెంట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని బీఎస్‌పీ ఆధ్వర్యంలో ఐడీవోసీలోని డీపీవో కార్యాలయంలోని డీపీవో హరికిషన్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం బీఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఖమ్మం నగర సరిహద్దున ఉన్న వెంకటగిరి పంచాయతీ పట్టణీకరణ చెందుతున్న నేపథ్యంలో ప్రధాన రహదారి వెంట వీధిలైట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఉన్నతాదికారులు స్పందించి వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయించాలని కోరారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగరాజు ఉన్నారు.

ఎన్నికల హామీలు వెంటనే అమలు చేయాలి

మాట్లాడుతున్న మెరుగు రమణ

వైరాటౌన్, ఆగస్టు 13 : ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, వైద్యానికి అధికంగా నిధులు పెంచాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) వైరా పట్టణ కమిటీ సమావేశం అధ్యక్షురాలు మచ్చా మణి అధ్యక్షతన స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగింది. ఈ సందర్భంగా మెరుగు రమణ మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన 8 నెలలు అవుతున్నా నేటికీ హామీలను అమలు చేయలేదని విమర్శించారు. మహిళలకు ప్రతి నెలా రూ. 2500లు పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, మహిళలకు తులం బంగారం, నూతన రేషన్‌కార్డులు, నూతన పెన్షన్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, చావా కళావతి, బత్తుల ప్రమీల, భూక్యా విజయ, తాటి కృష్ణకుమారి, బందెల అమృతమ్మ పాల్గొన్నారు.

మధ్యాహ్నభోజన కార్మికులను కొనసాగించాలి

కారేపల్లి, ఆగస్టు 13 : పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్న కార్మికులను కొనసాగించాలని సీఐటీయూ మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథక నిర్వహణను ఎవరికీ అప్పగించొద్దని నిరసిస్తూ మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో స్వరూపరాణి, మంగతాయి, విక్టోరియా, రోజా, మంజుల, అరుణ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

యమునవాణికి పలువురి అభినందనలు

పెనుబల్లి, ఆగస్టు 13 : స్థానిక టీజీమోడల్ స్కూల్ కళాశాలలో ఇంటర్ బైపీసీ పూర్తిచేసుకున్న ఎస్.యమునవాణి అగ్రికల్చర్ టీఎస్ ఎంసెట్‌లో 2410 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన కల్లూరు సీడీపీవో

సత్తుపల్లి, ఆగస్టు 13 : కల్లూరు ఐసీడీఎస్ సీడీపీవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిర్మలాజ్యోతి మంగళవారం ఎమ్మెల్యే మట్టా రాగమయిని మర్యాదపూర్వకంగా సత్తుపల్లిలోని ఆమె స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు పుష్పగుచ్ఛం అందించారు. ఆమె వెంట సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మీ, మల్లీశ్వరి, సంధ్యారాణి, సుజాత, ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఆగస్టు 13 : మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మంగళవారం బుగ్గవాడులో ఇందిరా మహిళా శక్తి ఎంటర్‌ప్రైజెస్ ద్వారా డ్వాక్రా మహిళలకు బ్యాంకుల సహకారంతో ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.2 లక్షలు చొప్పున ఏర్పాటు చేసిన నూతన వ్యాపారాలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం సుబ్బారావు, సీసీలు నరేంద్ర, రామారావు, కృష్ణ, శ్రీనివాస్, నాయకులు కీసరి రాంబాబు, పర్సా రాగవులు, శ్రీనివాస్, భూపతిరెడ్డి, అర్జున్, తాళం చెన్నారావు, పలగాని శ్రీధర్, కందిమళ్ల ఏడుకొండలు, గ్రామదీపికలు, డ్వాక్రా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కారేపల్లి, ఆగస్టు 13 : విద్యార్థులు చదువుతోపాటూ క్రీడల్లోనూ రాణించాలని జిల్లా గిరిజన సంక్షేమ సహాయ అధికారి షేక్ జహీరుద్దీన్ పిలుపునిచ్చారు. మండలంలోని రేలకాయలపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏటీడీవో మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసంతోపాటు దేహదారుఢ్యానికి దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.రాములు, వార్డెన్ వీరన్న, పీడీ డి.వీరన్న, ఉపాధ్యాయులు డీ.ఎస్.నాగేశ్వరరావు, బీ.వెంకటేశ్, సక్రాం, దేవ్‌సింగ్, మాన్‌సింగ్, రాంబాబు, వెంకటేశ్వర్లు, తారా, పద్మ, సక్రాం, వీరన్న పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ

ఎర్రుపాలెం, ఆగస్టు 13: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నలుగురు లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు శీలం ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు నరసింహారావు, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, తలపురెడ్డి నాగిరెడ్డి, కడియం శ్రీనివాసరావు, మల్లెల లక్ష్మణరావు, షేక్ జానీబాషా, దేవరకొండ రాజీవ్‌గాంధీ, కంచర్ల వెంకటనర్సయ్య, షేక్ ఇస్మాయిల్, గుడేటి బాబురావు, దేవరకొండ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

మధిర, ఆగస్టు 13: మతిస్థిమితం, కళ్లు లేని గుర్తుతెలియని వృద్ధురాలు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందింది. మృతదేహానికి దాతల సహకాంతో ఆర్‌కే ఫౌండేషన్ రెస్క్యూటీం దోర్నాల రామకృష్ణ, జ్యోతి, సుదర్శన్ రత్న, భూషిత ఆధ్వర్యంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు.

పోస్టులు 18.. దరఖాస్తులు 2,014

ఒప్పంద ఉద్యోగాలకు దరఖాస్తుల వెల్లువ

1:5 ఆధారంగా ఎంపిక: డీఐఈవో

కూసుమంచి, ఆగస్టు 13: కూసుమంచిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 12 బోధన, 6 బోధనేతర సిబ్బంది పోస్టుకు మొత్తం 2,014 దరఖాస్తులు వచ్చాయి. గత నెల 31న నోటిఫికేషన్ ఇచ్చి ఈనెల 3వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డీఐఈవో రవికుమార్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తుల్లో ఒక పోస్టుకు ఐదుగురి చొప్పున డెమోకు పిలిచి కలెక్టర్ అనుమతి వచ్చిన తరువాత పోస్టు భర్తీ చేస్తామని తెలిపారు. అర్హత సాధించిన టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు ఒక్క విద్యా సంవత్సరం వరకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం

స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న బ్యాంకు అధికారులు

మధిర, ఆగస్టు 13: మధిర పట్టణ, మండలంలోని 30మంది స్వాతంత్ర్య సమరయోధులను మంగళవారం మధిర ఎస్‌బీఐ సిబ్బంది సన్మానించారు. పట్టణంలోని ఎస్‌బీఐ మెయిన్‌బ్రాంచ్ వద్ద ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎస్‌బీఐ ఉన్నతాధికారులు మాట్లాడుతూ గత 78 సంవత్సరాల క్రితం స్వాతంత్ర సమరయోధుల వల్ల మనందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామని, వారిని ఈ సందర్భంగా సన్మానించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మధిర, ఆగస్టు 13: మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో ఈనెల 19 నుంచి 29 వరకు జరిగే శ్రీపద్మావతి అలివేలు సమేత శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల కరపత్రాలను మంగళవారం భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు ప్రత్యేక పూజలు అభిషేకాలు, శాంతికల్యాణం, హోమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

జాతీయ సాధన సర్వేపై శిక్షణ

మాట్లాడుతున్న ఎంఈవో వై ప్రభాకర్

ఎర్రుపాలెం, ఆగస్టు 13: ఎర్రుపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ సాధన సర్వే-2024పై జరుగుతున్న శిక్షణ మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో వై ప్రభాకర్ మాట్లాడుతూ నవంబర్ -2024లో జరిగే జాతీయ సాధన సర్వే పరీక్షలో మన మండలంలోని స్కూల్స్ ముందుండాలని కోరారు. దానికి అనుగుణంగా పిల్లలో ఆశించిన అభ్యసన ఫలితాలు ఆధారంగా బోధన సాగించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో ఎర్రుపాలెం కాంప్లెక్స్ హెచ్ఎం జీవీఎన్ రాజు, రిసోర్స్ పర్సన్ పీ బాలకృష్ణ, డీ నరసింహాచార్యులు, ఎం పాండురాజు, వెంకటకృష్ణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్యసాయి జయంతి ఉత్సవాలు

కూసుమంచి, ఆగస్టు 13: సత్యసాయి జయంతి ఉత్సవాల్లో భాగంగా నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెంలో భక్తులు బాబాకు ప్రత్యేక పూజలు చేసి నగర సంకీర్తనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా జాయింట్ కో-ఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ బాబా వారి బోధనలు ఎప్పటికీ ఆచరణీయమైనవి అన్నారు. రేగురి సంధ్య శ్రావన్ నివాసం నుంచి నగర సంకర్తీనం జరిగింది. భక్తులు పల్లకీ సేవలో పాల్గొన్నారు. సతీశ్ కుమార్, క్రాంతి, కరుణకార్, జ్యోతి, కొత్తా రాణి, శేఖర్, అనుమాన సత్యావతి, దేవరపల్లి రమణమ్మ, అనాం రజిత, లిక్క చిన్నమద్దయ్య, మారుతి నాగమణి, లిక్కి మల్లేశం,అమరబోయిన రేణుక పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన అకడమిక్ మానిటరింగ్ అధికారి

ముదిగొండ, అగస్టు 13: మండలంలోని గోకినేపల్లి ప్రాథమిక, హైస్కూల్‌ను జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి కేశపట్నం రవికుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల బోధనా తీరు,సమయపాలన పాటిస్తున్నారా లేదా తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పదిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అనుసరించాల్సిన విధానాలపై ఉపాధ్యాయులతో చర్చించారు.

పావురాల గూడులో తాచుపాము

మధిర, ఆగస్టు 13: పట్టణంలోని ఎస్సీకాలనీలోని ఓ ఇంట్లో ఉన్న పావురాల కోసం ఏర్పాటు చేసిన గూటిలో తాచుపాము దూరింది. పావురాలు ఒక్కసారిగా అరుచుకుంటు బయటకు వచ్చాయి. ఇది గమనించిన స్థానికులు ఆర్‌కే ఫౌండేషన్ రెస్క్యూటీం నిర్వాహకుడు స్నేక్ క్యాచర్ దోర్నాల రామకృష్ణకు సమాచారం అందించారు. రామకృష్ణ అక్కడి వచ్చి తాచుపామును బంధించారు. దీంతో రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పామును అడవిలో వదిలేశారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 13: తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో 2024-25 విద్య